**SUM Government Degree College,Kondanagula:Nagarkurnool District.**

**NSS WINTER CAMP HELD AT POLISETTY PALLY.**

**FROM 25-02-2018 TO 03-03-2018**







పాలమూరు విశ్వవిద్యాలయము


2019.02.28 10:48




యూనిట్ - III
ప్రత్యేక శిబిరం

# మద్యం అనర్థాలపై అవగాహన ర్యాలీ

**బల్మూరు, న్యూస్‌టుడే :** మండల పరిధిలోని కొండనాగుల శ్రీ ఉమామహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థిని విద్యార్థులు, బుధవారం తోడేళ్లగడ్డ రాంనగర్‌కాలనీ (పోలిశెట్టిపల్లితండాలో) నాటుసారాకు వ్యతిరేకంగా ర్యాలీ చేశారు. సారా, మద్యం తాగటంవల్ల ఆరోగ్యం క్షీణిస్తుందని ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే నీటిపొదుపుపై ప్రజలకు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ లక్ష్మీనర్సిహరావు, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు పరంగి రవి, రవికుమార్, సర్పంచి శ్రీరాంనాయక్ అధ్యాపకులు పాల్గొన్నారు.




రాంనగర్‌కాలనీలో ర్యాలీ తీస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

# పోలిశెట్టిపల్లితాండలో ఎన్ఎస్ఎస్ శిబిరం

**• నాటుసారా, మద్యపానం, తాగు నీటిపై అవగాహన**

**నవతెలంగాణ-బయ్యారు**

మండల పరిధిలోని పోలిశెట్టిపల్లితాండ (రాంనగర్ కాలని) లో బుధవారం, మండలంలోని శ్రీ ఉమామహేశ్వరీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థీనీలు జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) శిబిరం మూడో యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలో వీధులన్ని శుభ్రపరిచారు. పారిశుధ్యం పట్ల గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. స్థానిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన గ్రామ ప్రజల సమావేశంలో, ఎన్ఎస్స్ విద్యార్థులు మాట్లాడుతూ.. గ్రామంలో తమ కాలనీలను, వీధులను శుభ్రంగ ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత అవసరమని తెలిపారు. గిరిజన గ్రామాల్లో నాటుసారా అలవాటుతో అనారోగ్యాలతో పాటు, కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయని తెలిపారు. రాబోయే ఎండా కాలన్ని దృష్టిలో ఉంచుకుని తాగు నీటిని పొదుపుగా వాడాలని, అదేవిధంగ తాగునీటి సమస్య ఉన్న గ్రామాలను అధికారులు నాయకులు గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టాలని విద్యార్థులు సమావేశంలో వివరించారు.




వీధులను శుభ్రం చేస్తున్న విద్యార్థినులు

